www.aashwi.net / in
PRGI NO. TGMUL/26/A2874

# ఆశ్వి అప్డేట్స్

AASHWI UPDATES ENGLISH I TELUGU I HINDI DAILY

సోమవారం, 08-06-2026 | రంగారెడ్డి Rangareddy | సంపుటి : 01 Volume : 01 | సంచిక :39 Issue : 39 | పేజీలు :08 pages :08 | వెల : రూ.02 price : ₹.02 | www.aashwi.net/in

## ఆకాశంలో అద్భుతం.. జూన్ 8, 9 తేదీల్లో 'కాస్మిక్ కిస్'....

అంతులేని రహస్యాల ఆకాశంలో జూన్ 8, 9 తేదీల్లో 'కాస్మిక్ కిస్' (విశ్వ చుంబనం) పేరిట అద్భుతం జరగనుంది. ఆ రోజుల్లో పశ్చిమ దిశగా గురు, శుక్ర గ్రహాలు అత్యంత పక్కపక్కన కనువిందు చేయనున్నాయి. భూమి నుంచి చూసే కోణం వల్ల ఇవి కేవలం 2 డిగ్రీల వ్యవధిలోనే ఉన్నట్లు కనిపిస్తాయి. జ్యోతిషశాస్త్రం ప్రకారం శుక్రుడు స్త్రీ, గురుడు పురుష గ్రహం కావడంతో ఈ కలయికను 'కాస్మిక్ కిస్'గా అభివర్ణిస్తున్నారు....

- ఆశ్వి అప్డేట్స్



## చమురు మార్కెట్‌ను శాసించేది భారత్..

- రష్యా చమురు సంస్థ సీఈఓ కీలక వ్యాఖ్యలు..

6



## దేశాన్ని విభజించొద్దు, మనమంతా భారతీయులం..

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కిరణ్ రిజిజు కౌంటర్..


6



## వారణాసి నుంచి మాంసం దుకాణాలు అవుట్..

- నగర శివార్లలోకి మార్చాలని నిర్ణయం..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు..

6



## రాహుల్‌తో రాజగోపాల్‌రెడ్డి భేటీ

కేబినెట్ విస్తరణ వేళ మంత్రి పదవిపై మళ్లీ చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శనివారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెలాఖరులో

మిగతా 3వ పేజీలో..





## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు భవనాలు కావు..
# భవిష్యత్ దేవాలయాలు

- విద్యపై ప్రభుత్వం భారీ పెట్టుబడి పెడుతోంది: డిప్యూటీ సీఎం భట్టి

**మధిర, జూన్ 7 ఆశ్వి అప్డేట్స్**

రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే దార్శనిక దేవాలయాలని ఉప

మిగతా 3వ పేజీలో..




# మూసి ప్రక్షాళన చేసి తీరుతాం



## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

- ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ
- 100 రోజుల్లో మూసీ ప్రక్షాళన ఫేజ్ 2 పనులు ప్రారంభం
- పరిపాలన సౌలభ్యం కోసం 3 కార్పొరేషన్ల ఏర్పాటు
- ఎంఎంసి పరిధిలో రూ. 1600 కోట్లతో అభివృద్ధి పనులు
- మల్కాజ్‌గిరి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్**

న్యూయర్, టోక్యో నగరాలతో సమానంగా హైదరాబాద్‌ను అభి వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. 7వ తేదీ ఆదివారం రోజున సాయంత్రం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ. 1600 కోట్ల అభివృద్ధి పనులకు ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ఫేజ్ 3 వేదికగా శంకుస్థాపన చేశారు. అలాగే

మిగతా 2వ పేజీలో..

**మూసీ, మెట్రోపై రగడ..** 2




## స్త్రీ రైడ్‌కు శ్రీకారం

- మహిళల భద్రతే లక్ష్యం
- సాధికారతపై ప్రత్యేక దృష్టి
- సవాళ్లను జయించాలని పిలుపు
- డీజీపీ సి.వి. ఆనంద్

2

## పోలవరంనల్లమల ప్లాన్ వెనుక కుట్ర..
# తెలంగాణకు తీరని నష్టం..

- గోదావరి-నల్లమల అనుసంధానంపై హరీష్ రావు అభ్యంతరం
- చంద్రబాబును సంతోషపెట్టడానికే రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు?
- పోలవరం నుంచి నేరుగా కావేరికి నీరు తరలించే కొత్త ప్రణాళికపై విమర్శలు
- తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోల్పోయే ప్రమాదమంటూ హెచ్చరిక

2





## బీసీల అభివృద్ధిపై మేధోమథనం

- అధికారులతో సమీక్ష సమావేశం
- హాస్టళ్లలో ప్రత్యేక చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 7 , ఆశ్వి అప్డేట్స్**

బీసీల సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 3వ పేజీలో..

## పాఠశాలల ప్రారంభం వాయిదా

జూన్ 15 నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

తెలంగాణలో కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన కీలక నిర్ణయాన్ని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ముందుగా జూన్

మిగతా 3వ పేజీలో..





3

## ఆన్‌లైన్ ఫార్మసీలపై
# డీసీఏ కొరడా

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు
- 41 దుకాణాలకు నోటీసులు
- నిబంధనల ఉల్లంఘనపై చర్యలు


## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

- నేడు ఉదయం 6 గంటల నుంచి మంగళవారం రాత్రి 8 గంటల వరకు అమలు
- ప్రత్యామ్నాయ మార్గాలు.. పార్కింగ్ ఏరియాల ఏర్పాటు

**తెలంగాణ బ్యూరో , ఆశ్వి అప్డేట్స్:**

హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నేడు జరగనున్న చేప ప్రసాదం' పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని

మిగతా 2వ పేజీలో..





## సింగపూర్ ఎన్నారై ప్రతినిధులతో కేటీఆర్ సమావేశం

2

## కోహెడ రైతులకు బీజేపీ అండ

- రైతుల సమస్యలపై చర్చ
- భూ సేకరణపై ఆందోళన

3



## మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు..

- **అందుకే అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకున్నాం.. రేవంత్ హిట్లర్ వ్యాఖ్యలపై కేటీఆర్ సెటైర్లు**

**హైదరాబాద్, జూన్7, ఆశ్వి అప్డేట్స్:**
ప్రపంచ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంతగా ముద్రపడిన అడాల్ఫ్ హిట్లర్ తనకు ఆదర్శమని, ఆయన కోర్ టీమ్ పేరు మీదుగానే హైడ్రా ఏర్పాటుచేశానని చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'మీకు స్ఫూర్తి హిట్లర్, మీ అసాసినేషన్ ఏజెన్సీ హైడ్రా.. మీరు నియంతలను ఆరాధిస్తూ గొప్పలు చెప్పుకుంటారు. ఈ విషయం తెలంగాణ ప్రజలకు ముందే తెలుసు. ఇప్పుడు దేశం మొత్తానికి స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు' అని సెటైర్లు వేశారు. మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు.. అందుకే మా పాలనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం, మహాత్మాగాంధీ ఆశయాలు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలలను ఆదర్శంగా తీసుకున్నామని కేటీఆర్ తెలిపారు. నియంతృత్వ ఆలోచనలకు తాము వ్యతిరేకమని, ప్రజాస్వామ్య విలువలే తమకు మార్గదర్శకాలని ఆయన వ్యాఖ్యానించారు. బెంగళూరులో జాతీయ దినపత్రిక ది హిందూ శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తనను తాను తాను హిట్లర్‌గా ప్రొజెక్ట్ చేసుకోవడానికి విఫలయత్నం చేసిన రేవంత్ రెడ్డి చివరకు జాతీయ మీడియా ఎదుట బొక్కబోర్లాపడ్డారు. హెచ్చులకు పోయి నెటిజన్ల చేతికి చిక్కి విపరీతంగా ట్రోల్స్‌కు గురవుతూ నవ్వులపాలయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలో హైడ్రా ఏర్పాటుపై యాంకర్ ప్రశ్నించారు. దీనికి స్పందించిన రేవంత్.. జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో తాను హైడ్రాను తీసుకొచ్చినట్టు చెప్పారు. 'హైడ్రా అనేది హిట్లర్ ఫేవరేట్ పదం. హైడ్రా అంటే ఎవరినైనా అంతం చేయొచ్చని అర్థం. హిట్లర్‌కు ఉన్న కోర్ టీమ్ పేరు హైడ్రా. ఆ టీమ్ ఎవరినైనా అంతం చేయగలదు. కాబట్టి, నేను హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకొని ఈ వ్యవస్థకు హైడ్రా అని పేరు పెట్టాం' అంటూ రేవంత్ నవ్వులు చిందించారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలనే ఉద్దేశంతోనే ఈ నియంతృత్వ కోణాన్ని సీఎం ప్రస్తావించినప్పటికీ, ఆయన చెప్పిన హిస్టరీ పూర్తిగా తప్పని తేలిపోవడంతో నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. హిట్లర్ కోర్ టీమ్ పేరు హైడ్రా అంటూ చేసిన రేవంత్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని మేధావులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, కనీస చరిత్ర తెలియకుండా హాలీవుడ్ కల్పిత కథలను నిజమని నమ్మడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అసలు చరిత్రలో హిట్లర్‌కు 'హైడ్రా' అనే కోర్ టీమ్ లేదు. అది ఆయనకు ఇష్టమైన పదమూ కాదు. 'మార్వెల్ కామిక్స్', 'కెప్టెన్ అమెరికా' సినిమాల్లో సృష్టించిన ఒక కల్పిత ఉగ్రవాద విలన్ ఆర్గనైజేషన్ పేరు 'హైడ్రా'. ఆ ఫిక్షనల్ స్టోరీలో దీనిని నాజీలకు అనుసంధానించి చూపించారు. ఆ సినిమా కథను నిజమైన చరిత్ర అనుకొని సీఎం రేవంత్‌రెడ్డి భ్రమపడ్డారంటూ నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. గ్రీకు పురాణాల ప్రకారం.. హైడ్రా అనేది చెడుకు సంకేతం. రాక్షసుల పెంపుడు జంతువు పేరు 'హైడ్రా'. దానికి పలు తలలు ఉంటాయి. ఒక్క తలను నరికేస్తే, రెట్టింపు తలలు కొత్తగా పుట్టుకొస్తాయి. 'ఎంతకీ పరిష్కారం కాని సమస్య'కు సంకేతంగా హైడ్రాను సూచిస్తారు. జర్మనీకి చెందిన హిట్లర్, గ్రీక్ పేరును తన కోర్ టీమ్‌కు పెట్టుకుంటాడా? ఇంత చిన్న లాజిక్ రేవంత్‌రెడ్డి ఎలా మిస్ అయ్యారు? అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.

## పోలవరం-నల్లమల ప్లాన్ వెనుక కుట్ర..
## తెలంగాణకు తీరని నష్టం..

**హైదరాబాద్, జూన్7, ఆశ్వి అప్డేట్స్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరి నది అనుసంధాన ప్రక్రియలో తెలంగాణ ప్రయోజనాలను పక్కనబెట్టి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

**తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా నదుల అనుసంధానం**
గోదావరినల్లమల సాగర్ , పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధాన ప్రతిపాదనలపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధమైన అనుసంధానం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు లాంటిదని, ఇది ముమ్మాటికీ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహమేనని ఆయన దుయ్యబట్టారు. గోదావరికావేరి నదుల అనుసంధానం పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కొత్త నాటకానికి తెరలేపిందని, ఈ వ్యూహాల వల్ల తెలంగాణ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**చంద్రబాబును సంతోషపెట్టడానికేనా?**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీష్ రావు రాజకీయంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి కేవలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సంతోషపెట్టడానికి, ఆయనపై ఉన్న కృతజ్ఞతతో 'గురుదక్షిణ' చెల్లించుకోవడానికి రాష్ట్ర హితాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. స్వరాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి, తెలంగాణను నట్టేట ముంచేలా రేవంత్ రెడ్డి నిర్ణయాలు ఉన్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఉన్న ప్రాజెక్టుల రూపకల్పనను గుర్తు చేస్తూ, అప్పట్లో ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్‌కు నీటిని తరలించేలా ప్రతిపాదనలు ఉండేవని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనకు అప్పట్లో ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక ప్రభుత్వాలు కూడా అంగీకరించాయని ఆయన గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భూభాగాన్ని పూర్తిగా దాటవేసి, పోలవరం నుంచి నేరుగా నల్లమల సాగర్‌కు, అక్కడి నుంచి కావేరి నదికి నీటిని తరలించేలా ఇప్పుడు సరికొత్తగా ప్లాన్ చేస్తున్నారని వివరించారు. ఈ మార్పుల వల్ల తెలంగాణకు రావలసిన నీటి వాటా దక్కకుండా పోతుందని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతుందని హరీష్ రావు స్పష్టం చేశారు.

## సింగపూర్ ఎన్నారై ప్రతినిధులతో కేటీఆర్ సమావేశం

**కౌలాలంపూర్, ఆశ్వి అప్డేట్స్ :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం మలేషియా వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సింగపూర్ ఎన్నారై ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎన్నారై గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సమావేశంలో సింగపూర్‌లో జరుగుతున్న అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, ప్రజా రవాణా, పారిశుద్ధ్యం, టెక్నాలజీ వినియోగం వంటి అనేక అంశాలపై కేటీఆర్ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. అలాగే గతంలో కేసీఆర్ సింగపూర్, మలేషియా పర్యటనల సందర్భంగా అక్కడి అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేసిన విషయాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు.

**సింగపూర్‌లో కూడా తెలంగాణ సభ నిర్వహించాలని..**
సింగపూర్, మలేషియా దేశాల్లో అమలవుతున్న అభివృద్ధి విధానాలలో తెలంగాణలో అనుసరించదగిన అంశాలపై కూడా చర్చ జరిగింది. తెలంగాణను ప్రపంచ స్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాల అభివృద్ధి నమూనాలను తీసుకురావాల్సిన అవసరాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా సింగపూర్ ఎన్నారై ప్రతినిధులు సింగపూర్‌లో కూడా తెలంగాణ సభ నిర్వహించాలని కేటీఆర్ కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.
ఈ సమావేశంలో వివిధ తెలంగాణ, తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా తెలుగు సమాజం సభ్యులు, తెలంగాణ కల్చరల్ సొసైటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎన్నారై సభ్యులు, సింగపూర్ వాసవి సభ్యులు పాల్గొన్నారు. వీరంతా ప్రత్యేకంగా బస్సుల్లో మలేషియాకు చేరుకుని ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం.
ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్, బీఆర్ఎస్ సింగపూర్ సభ్యులు రంజిత్ రావు, పెద్ది శేఖర్, రజినీకాంత్, కిరణ్ షెర్ల, టీసీఎస్ఎస్ సభ్యులు నల్లా భాస్కర్, రాజు, వీఏఎం సభ్యులు కైల నాగరాజు, రమణ, ఎస్‌టీఎస్ సభ్యులు కోటి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ, మెట్రోపై రగడ..

- **కిషన్ రెడ్డిని టార్గెట్ చేసిన సీఎం**
- **మూసీ ప్రక్షాళనకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శ**
- **మెట్రో, ఆర్ఆర్ఆర్‌పై కేంద్ర మంత్రిని నిలదీత**
- **ధాన్యం కొనుగోళ్లపై బీజేపీని ప్రశ్నించిన సీఎం**
- **జూన్ 15 తర్వాత సమాధానం చెబుతామంటూ హెచ్చరిక**

**హైదరాబాద్, జూన్ ,7, ఆశ్వి అప్డేట్స్:**
హైదరాబాద్ నగర , తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మోకాలడ్డుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శంకుస్థాపనల వేదికగా కేంద్ర మంత్రిపై విమర్శల జడివాన కురిపించిన సీఎం, తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాడాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే కేంద్రంలో మంత్రిగా ఉండి కూడా కిషన్ రెడ్డి రాష్ట్ర కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని మండిపడ్డారు.
మూసీ కాలుష్యం - ప్రక్షాళనకు అడ్డంకులు
మూసీ నది మురికి కారణంగా పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడం లేదని, నల్గొండ జిల్లాలో ఈ కాలుష్యం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ఆడబిడ్డలు కడుపుకోతకు గురవుతున్నారని, అందుకే నల్గొండ ప్రజల పిలుపు మేరకు తాను గతంలో పాదయాత్ర చేశానని గుర్తు చేశారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా ఇళ్లు కోల్పోయే పేదలకు కొత్త ఇళ్లు ఇస్తామని, వారి పిల్లలకు చదువు చెప్పిస్తామని ప్రభుత్వం ముందుకు వస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని విమర్శించారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి (కిషన్ రెడ్డి) కూడా ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. నాగోల్ నుంచి గౌరెల్లి వరకు ఫేజ్ 2 లో భాగంగా మూసీ ప్రక్షాళన చేపడతామని, దీనికి సంబంధించిన కార్యాచరణ 100 రోజుల్లోనే మొదలవుతుందని సీఎం స్పష్టం చేశారు.

**మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర మంత్రి మోకాలడ్డు**
హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థ దేశంలో ప్రస్తుతం 9వ స్థానానికి పడిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రోను మరింత విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్ని అనుమతులు వచ్చాక కూడా కిషన్ రెడ్డి తన అధికారంతో దీనిని ఆపుతున్నారని ఆరోపించారు. రీజనల్ రింగ్ రోడ్డు (RRR) వస్తే తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడే అవకాశం ఉంటుందని, దీని కోసం తాను గత రెండున్నరేళ్లుగా 50 సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిశానని చెప్పారు. "హైదరాబాద్ ప్రజలు కిషన్ రెడ్డికి ఓట్లు వేయలేదా? మెట్రోకు అనుమతులు తెచ్చే బాధ్యత, మూసీకి నిధులు తీసుకువచ్చే బాధ్యత ఆయనకు లేదా?" అని సీఎం నిలదీశారు. అభివృద్ధి కోసం కేంద్ర మంత్రుల దగ్గరకు తనను తీసుకువెళ్లడానికి కూడా కిషన్ రెడ్డి వెనుకాడుతున్నారని విమర్శించారు.
ధాన్యం కొనుగోళ్లు - తుమ్మిడిహట్టి వివాదం
తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రికార్డు స్థాయిలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, మిగిలిన 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రంతో కొనుగోలు చేయించే బాధ్యతను కిషన్ రెడ్డి ఎందుకు తీసుకోవడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై చర్చించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి తప్పించుకు తిరుగుతున్నారని, దీనికి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని ఆరోపించారు. బిజెపిలో ఉంటూనే చీకట్లో ఇవతలి వాళ్లతో (బీఆర్ఎస్) కిషన్ రెడ్డి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని, గతంలో ఇలాంటి రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఆయనను ఓడించారని గుర్తు చేశారు.

**కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతాం.. 15 తర్వాత సంగతి చెప్తాం**
"తెలంగాణ ప్రజలతో గోకున్నోడు ఎవరూ బాగుపడినట్లు లేదు కిషన్ రెడ్డి.. ఈ నెల 15వ తేదీ తర్వాత బరాబర్ నీ సంగతి చెప్తాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కిషన్ రెడ్డి ఇకనైనా పనికిమాలిన ఉపన్యాసాలు ఆపి, రాష్ట్ర ప్రగతికి సహకరించాలని సూచించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన అన్ని ప్రాజెక్టులు, నిధులను తీసుకువచ్చి సహకరిస్తే.. ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి తానే స్వయంగా 'గండపెండేరం' (సన్మాన సత్కారం) తొడుగుతానని సీఎం ప్రకటించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం చేద్దామని, మిగిలిన సమయంలో కష్టపడి హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నా సరే, వారితో కలిసి పనిచేసి నిధులు కేటాయించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# మూసి ప్రక్షాళన చేసి తీరుతాం

**మొదటిపేజీ తరువాయి**
ఈ వేదికగా మీది నుంచే క్యూర్ 1 యాప్ ను ప్రారంభించారు. ఈ శంకుస్థాపనల్లో ప్రధానంగా ఏటీసీ సెంటర్ చుట్టూ రూ. 960 కోట్లతో ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం, టీకేఆర్ కాలేజ్ జంక్షన్ - గాయత్రినగర్ జంక్షన్ - మందా మల్లమ్మ జంక్షన్‌ల వద్ద రూ. 416 కోట్లతో 6 లేన్ ద్విముఖ ఫ్లైఓవర్ నిర్మాణం, ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ఫేజ్ 3లో రూ.98 కోట్లతో నూతన మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఓఆర్ఆర్ లోపల ఎక్కడ చూసిన 4 రకాలుగా పరిపాలన జరగడం వల్ల ఒకరికి ఒకరికి సమన్వయం లేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. అందుకే అన్ని శాఖలను సమన్వయం చేసేందుకు శరవేగంగా అభివృద్ధి చేసేందుకు నగరాన్ని 3 మున్సిపల్ కార్పొరేషన్లుగా పరిపాలనను వికేంద్రీకరించినట్లు వివరించారు. ఒక కోటి 34 లక్షల మంది జనాభా ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారని అందుకే పరిపాలన ప్రక్షాళన కోసం 3 కార్పొరేషన్లు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇది ఎన్నికల లబ్ధి కోసం కాదు పరిపాలన సౌలభ్యం కోసమేనని స్పష్టంచేశారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరం అని చెప్పుకోవడం కాదు హైదరాబాద్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసినప్పుడే అంతర్జాతీయ నగరంగా చెప్పుకోవాలని అన్నారు. అందుకే రైజింగ్ 2047 అనే నినాదంతో తెలంగాణతో పాటు హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కసారి ఎంఎంసీ, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ప్రజలతో మాట్లాడండి. పరిపాలన సులభమైందో లేదో చెబుతారని అభివృద్ధి వేగంగా జరుగుతుందో లేదో చెబుతారని వివరించారు. అందులో భాగంగానే 10 ఎకరాల విస్తీర్ణంలో ఉప్పల్ భగాయత్ లో ఎంఎంసీ ప్రధాన కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే అదనంగా 1600 కోట్ల పనుల ప్రారంభోత్సవం చేసుకున్నామని చెప్పారు. పరిపాలన వికేంద్రికరణ కోసం మున్సిపల్ కమిషనర్ కు ఎంత పరిధి ఉందో అంతే పరిధిలో పోలీసుల కమిషనరేట్ చేశామన్నారు. దీంతో అన్ని శాఖలు సమన్వయంలో ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని నిధులు కావాలన్న ఇచ్చే బాధ్యత తనదని...



నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఎవరైతే మంచి చేస్తారో మంచిని మంచి అని గుర్తించాలన్నారు. అందుకే ఉప్పల్ ఎలివేట్ కారిడార్ కు బండారి రాజిరెడ్డి పెట్టడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. మూసీ ప్రక్షాళన జరిగితే విదేశాలతో పోటీ పడుతామని టూరిజం పెరిగి ఆర్థిక వనరులు సమకురుతాయన్నారు. అందుకే నాగోల్ నుంచి గౌరెల్లి వరకు ఫేజ్2 100 రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్, ఈ ప్రాంత బాధ్యతలు తీసుకుంటామన్నారు. మూసీని ప్రక్షాళన చేసి అభివృద్ధికి బాటలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎయూడీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# స్త్రీ రైడ్‌కు శ్రీకారం

**హైదరాబాద్, జూన్ 7 , ఆశ్వి అప్డేట్స్**
మహిళల భద్రత, సాధికారత, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో మహిళాభద్రతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్త్రీ రైడ్" కార్యక్రమాన్ని రాష్ట్ర పోలీసు శాఖాధిపతి సి.వి. ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు భద్రత కల్పించడంతో పాటు వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ పోలీసులు కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి మాట్లాడిన సి.వి. ఆనంద్, సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భద్రతతో కూడిన వాతావరణం కల్పించడం మాత్రమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే చర్యలను కూడా పోలీసు శాఖ చేపడుతోందని వివరించారు. మహిళలు తమ సామర్థ్యాలను గుర్తించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేటి పరిస్థితుల్లో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన అన్నారు. ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. సమాజాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీసులు ఇప్పటికే పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక వ్యవస్థలు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళల్లో స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు కూడా ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్త్రీ రైడ్ కార్యక్రమం ద్వారా మహిళల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల సాధికారతకు దోహదపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, మహిళా సిబ్బంది, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద
# ట్రాఫిక్ ఆంక్షలు

**మొదటిపేజీ తరువాయి**
హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు ఈ ప్రసాదం కోసం తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేదుకు ముందస్తుగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా పోలీసులు ప్రకటించారు. చేప ప్రసాదం పంపిణీ కారణంగా నేడు ఉదయం 6 గంటల నుంచి మంగళవారం రాత్రి 8 గంటల వరకు నాంపల్లి, ఆ పరిసర ప్రాంతాలలో ఈ ట్రాఫిక్ ఆంక్షలు పూర్తిగా అమల్లో ఉంటాయి. కావున సాధారణ వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. చేప ప్రసాదం కోసం వివిధ ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం పోలీసులు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. కార్లు, భారీ ఫోర్ వాహనాలను గృహకల్ప, గగన్‌విహార్, చంద్రవిహార్ సమీపంలో పార్కింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక బస్సులు, వ్యాన్లలో వచ్చే భక్తులు గాంధీభవన్, గృహకల్ప బస్ స్టాప్‌ల వద్ద దిగి, అక్కడి నుంచి కాలినడకన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. బైకులపై వచ్చే వారి కోసం మనోరంజన్ కాంప్లెక్స్, భీమ్‌రావ్ బాడా ప్రాంగణాల్లో ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. చివరగా ఆటోల్లో వచ్చే ప్రయాణికుల కోసం షెజాన్ హోటల్ వద్ద ఆటోలో దిగి లోపలికి వెళ్లే ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం పంపిణీ సజావుగా సాగేందుకు, ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు భక్తులు, నగర ప్రజలు పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ ఉన్నతాధికారులు సూచించారు.



# ఈఆర్వో భవనానికి భట్టి శంకుస్థాపన

- ముదిగొండలో నూతన కార్యాలయం
- విద్యుత్ సేవలు మరింత చేరువ
- ప్రజా సౌకర్యాల విస్తరణే లక్ష్యం



**ఖమ్మం, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో నిర్మించనున్న నూతన విద్యుత్ శాఖ ఈఆర్వో కార్యాలయ భవనానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ప్రజలకు విద్యుత్ శాఖ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నూతన ఈఆర్వో కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా విద్యుత్ సంబంధిత సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందనున్నాయని అన్నారు. వినియోగదారుల ఫిర్యాదుల స్వీకరణ, సమస్యల పరిష్కారం, కొత్త కనెక్షన్ల మంజూరు తదితర సేవలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని వివరించారు.

ప్రస్తుతం విద్యుత్ శాఖ సేవల కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ సేవల నాణ్యతను పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను ఆధునికీకరించడంతో పాటు వినియోగదారులకు పారదర్శకమైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ స్థాయి సేవలు అందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక వసతులను విస్తరించడం, సేవల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా అభివృద్ధికి మరింత ఊతం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముదిగొండలో నిర్మించనున్న ఈఆర్వో కార్యాలయం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు భవనాలు కావు.. భవిష్యత్ దేవాలయాలు

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కాలినడకన తిరుగుతూ నాణ్యతను సమీక్షించారు.

జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల పనులను కూడా పరిశీలించారు.

పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు.

విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, అది భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లక్ష్మీపురం స్కూల్ ఆవరణ మొత్తం తిరుగుతూ పనుల ప్రగతిని ఆయన స్వయంగా అంచనా వేశారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందేలా పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# అమెరికాలో తెలుగు యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్:**

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచా అన్షుల్‌ను దుండగులు కాల్చి చంపారు. అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన అన్షుల్ అక్కడ పిజ్జా డెలివరీ బాయ్‌గా పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి పిజ్జా డెలివరీ కోసం వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. నార్త్ ఈస్ట్ ఫిలడెల్ఫియాలోని ఎడ్జ్‌లీ స్ట్రీట్ 2300 బ్లాక్ ప్రాంతంలో ఉన్న ఓ ఖాళీ ఇంటికి పిజ్జా అందించేందుకు వెళ్లిన అన్షుల్‌పై దుండగులు కాల్పులు జరిపారు. తలకు బుల్లెట్ తగలడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలాడు. అన్షుల్‌ను వెంటనే టెంపుల్ యూనివర్సిటీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు పాల్పడిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అన్షుల్ మరో నాలుగు నెలల్లో హైదరాబాద్‌కు రావాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా అమెరికాలో కొందరు దుండగులు అతనిపై దాడి చేసి మొబైల్ ఫోన్, నగదు దోచుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై స్పందించిన కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అన్షుల్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విదేశాలకు ఉన్నత విద్య కోసం వెళ్లే భారతీయ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# కేపీహెచ్‌బీలో పబ్‌పై పోలీసుల దాడులు

**హైదరాబాద్, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో ఉన్న కింగ్స్ అండ్ క్వీన్స్ పబ్‌పై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిర్ణీత సమయాన్ని దాటి పబ్ నిర్వహిస్తున్నారనే సమాచారంతో అధికారులు దాడులు చేపట్టారు. తనిఖీల సందర్భంగా పబ్‌లో పలు నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అనుమతించిన సమయం ముగిసిన తర్వాత కూడా పబ్ నిర్వహిస్తున్నందుకు మేనేజర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కస్టమర్లను ఆకర్షించేందుకు యువతులతో చాటింగ్ చేయించడం, పబ్‌లో డాన్స్ ఫ్లోర్ ఏర్పాటు చేసి న్యూసెన్స్‌కు కారణమవుతున్నారనే ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. దాడుల సందర్భంగా మొత్తం తొమ్మిది మంది యువతి, యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారిలో పబ్ సిబ్బందితో పాటు కస్టమర్లు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌ను కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ పర్యవేక్షించినట్లు తెలిసింది. పబ్‌లో జరుగుతున్న కార్యకలాపాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కింగ్స్ అండ్ క్వీన్స్ పబ్ యాజమాన్యంపై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పాఠశాలల ప్రారంభం వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

12న ప్రారంభం కావాల్సిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూడు రోజుల పాటు వాయిదా వేస్తూ జూన్ 15 నుంచి తరగతులు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మరో మూడు రోజుల అదనపు సమయం లభించనుంది.

విద్యా సంవత్సరాన్ని మరింత క్రమబద్ధంగా ప్రారంభించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు ముగిసిన అనంతరం పాఠశాలల పునఃప్రారంభానికి విద్యార్థులు సిద్ధమవుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడింది.

పాఠశాలల పరిశుభ్రత, తరగతి గదుల ఏర్పాట్లు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను పూర్తిచేయడానికి ఈ అదనపు సమయం ఉపయోగపడనుందని విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నాయి. పలు ప్రాంతాల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థుల రాకపోకలు, పాఠశాలల నిర్వహణ అంశాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం.

కొత్త విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, హాజరు శాతం పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో బడి బాట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

పాఠశాలల ప్రారంభం వాయిదా పడటంతో విద్యా క్యాలెండర్‌పై ప్రభావం పడకుండా చర్యలు చేపట్టారు. కోల్పోయిన బోధనా దినాలను భర్తీ చేసేందుకు జూలై 11ను పని దినంగా ప్రకటించారు. విద్యా సంవత్సరంలో నిర్దేశించిన బోధనా రోజులు పూర్తయ్యేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు విద్యాశాఖ తెలిపింది. జూన్ 15 నుంచి పాఠశాలల గంటలు మోగనున్న నేపథ్యంలో విద్యార్థుల సందడితో విద్యాసంస్థలు మళ్లీ కళకళలాడనున్నాయి. కొత్త విద్యా సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని విద్యావేత్తలు ఆకాంక్షిస్తున్నారు.



# ఆన్‌లైన్ ఫార్మసీలపై డీసీఏ కొరడా

**హైదరాబాద్, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

ఆన్‌లైన్ ఫార్మసీలతో అనుబంధం ఉన్న మెడికల్ షాపుల్లో నిబంధనల అమలును పరిశీలించేందుకు తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. జూన్ 6న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో మొత్తం 166 మెడికల్ షాపులను అధికారులు పరిశీలించారు. ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టం-1940 నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయా లేదా అన్న అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

తనిఖీల్లో భాగంగా ఆన్‌లైన్ మందుల సరఫరా సేవలతో అనుబంధం ఉన్న 159 మెడికల్ షాపులు, ఆన్‌లైన్ వ్యాపార వేదికలతో అనుసంధానమైన మరో 7 మెడికల్ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. విక్రయ బిల్లుల నిర్వహణలో లోపాలు, వైద్యుల చీటీ ఆధారంగా విక్రయించాల్సిన మందులకు సంబంధించిన నమోదుల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే కొనుగోలు బిల్లులను సమర్పించకపోవడం, చెల్లుబాటు అయ్యే వైద్యుల చీటీ లేకుండానే మందులు విక్రయించడం, నమోదిత ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండా మందుల విక్రయం జరపడం వంటి ఉల్లంఘనలు కూడా బయటపడినట్లు వెల్లడించారు. ఔషధాల విక్రయానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

తనిఖీల్లో గుర్తించిన ఉల్లంఘనల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా 41 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. సంబంధిత యాజమాన్యాల నుంచి వివరణలు అందిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. ఆన్‌లైన్ ఫార్మసీలతో అనుబంధం ఉన్న మెడికల్ షాపులు సహా అన్ని ఔషధ విక్రయ కేంద్రాలు చట్టబద్ధ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. మందుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ, రోగుల భద్రతను కాపాడేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించింది.

# రాహుల్‌తో రాజగోపాల్‌రెడ్డి భేటీ

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలపై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలతో పాటు పలు వ్యక్తిగత విషయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల తీరుపై రాహుల్ గాంధీ ఆరా తీసినట్లు తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పనితీరు, ఎన్నికల హామీలు, ఆరు గ్యారంటీల అమలు, ప్రజల్లో వాటిపై ఉన్న స్పందన గురించి కూడా చర్చించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిన విషయాన్ని రాజగోపాల్‌రెడ్డి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో కేబినెట్ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కుతుందా అనే అంశంపై మరోసారి చర్చ మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా కసరత్తు జరుగుతోంది. ఇటీవల పలు రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడినప్పటికీ, ప్రస్తుతం ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేసేందుకు ఈ నెలాఖరులో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం, సీనియారిటీ, అసంతృప్తుల సమన్వయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కొత్త మంత్రులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన కీలక నేతలు, యువ ఎమ్మెల్యేలకు కూడా అవకాశం కల్పించే దిశగా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో పలువురు కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి పార్టీ అగ్రనేతలను కలిసి మంత్రి పదవుల అంశంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రాజగోపాల్‌రెడ్డి కూడా మరోసారి రాహుల్ గాంధీని కలిసి తనకు కేబినెట్‌లో అవకాశం కల్పించాలనే అంశంపై చర్చించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వకూడదనే అభిప్రాయం పార్టీలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ మంత్రివర్గంలో కొనసాగుతున్న నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి భవిష్యత్‌పై ఆసక్తి నెలకొంది. తెలంగాణ కేబినెట్ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కుతుందా లేదా అన్నది త్వరలో తేలనుంది.

# కోహెడ రైతులకు బీజేపీ అండ

**హైదరాబాద్, జూన్ 7, ఆశ్వి అప్డేట్స్**

రంగారెడ్డి జిల్లా కోహెడ గ్రామానికి చెందిన రైతుల ప్రతినిధి బృందం తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసింది. ప్రతిపాదిత సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియపై రైతులు తమ ఆందోళనలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలను పూర్తిగా విన్న రామచందర్ రావు, వారికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భూముల స్వాధీనానికి ముందు రైతులతో సమగ్రంగా చర్చించకపోవడం, సరైన నష్టపరిహారం అంశంపై స్పష్టత లేకపోవడం వల్ల తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు. తమ అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై స్పందించిన రామచందర్ రావు, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా తీసుకునే నిర్ణయాలు వివాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. రైతుల న్యాయమైన ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.

రైతుల అభ్యంతరాలు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించడం వల్ల అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. ఎర్త్‌మూవర్లతో పనులు ప్రారంభించడం, ఆందోళనలకు దిగిన రైతులపై చర్యలు తీసుకోవడం వంటి పరిణామాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. కోహెడ రైతుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ వారి వెంట నిలుస్తుందని ఆయన తెలిపారు.

# బీసీల అభివృద్ధిపై మేధోమథనం

**మొదటిపేజీ తరువాయి**

తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులతో ఈ నెల మూడవ వారంలో మేధోమథన సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత ఫలవంతంగా అమలు చేయడంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. బీసీ హాస్టళ్లలో విద్యార్థుల విద్యా పురోగతిని సమగ్రంగా అంచనా వేసేందుకు అకాడమిక్ ప్రొఫైల్ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యా స్థాయి, ప్రతిభ, అవసరాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సహకారం అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత ఆరోగ్య రికార్డులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఆయన అన్నారు. క్రీడలు, విద్య రెండింటినీ సమానంగా ప్రోత్సహించాలని మంత్రి పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలు పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాబోయే ఉద్యోగ నియామక ప్రకటనలను దృష్టిలో ఉంచుకుని బీసీ స్టడీ సర్కిళ్లలో ప్రత్యేక శిక్షణ తరగతులు, ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నాణ్యమైన శిక్షణ అందించడమే లక్ష్యమని తెలిపారు. బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరింత మెరుగైన కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.

# హైదరాబాద్‌లో బీటెక్ విద్యార్థి అదృశ్యం

**హైదరాబాద్, జూన్ 7**

హైదరాబాద్ నగరంలో చదువుకుంటున్న ఒక బీటెక్ విద్యార్థి అకస్మాత్తుగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ (బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి) మే 25న అదృశ్యమయ్యాడు. మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో ఈఈఈ చివరి సంవత్సరం చదువుతున్న రాహుల్, హైదరాబాద్‌లోని హాస్టల్ నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి గత 10రోజులుగా అతడి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరిసారిగా రాహుల్ కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో కనిపించినట్లు సమాచారం. ఆ తర్వాత అతను ఎటు వెళ్లాడన్నది స్పష్టత లేకుండా ఉంది. ఓ యువతితో జరిగిన గొడవ తర్వాత నుంచి అతను కనిపించడం లేదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యులు నగరంలోని పలు ప్రాంతాల్లో గాలింపు చేపట్టినా ఫలితం లేకపోవడంతో కన్నతల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమారుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమాచారం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. రాహుల్ గురించి సమాచారం తెలిసిన వారు 8074856067, 6300799651 నెంబర్లకు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## కోటకొండ కు మంజూరైన తెలంగాణ మోడల్ స్కూల్ ను ఈ విద్య సంవత్సరం నుండి ప్రారంభించాలి

- **మల్లేష్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్**



**ఆశ్వ అప్డేట్: నారాయణపేట జూన్ 7**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి మంజూరైన తెలంగాణ మోడల్ స్కూల్ ను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ విద్యార్థి G.మల్లేష్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన తెలంగాణ మోడల్ కూలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని తెలంగాణ ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు, నారాయణపేట మండలం లో పెద్ద గ్రామమైన కోటకొండ గ్రామం చుట్టూ 10 గ్రామాల పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రారంభిస్తే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు, అలాగే జిల్లా ఉన్నత అధికారులు కూడా ఈ జిల్లాలో ఈ మోడల్ స్కూల్ లను అనేక గ్రామాలకు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు



## 16 వార్డు మంచినీటి పైపులైన్ పనుల్లో నిర్లక్ష్యం – ఫిట్టర్ వర్కర్‌పై చర్యలు ఎప్పుడు?

**ఆశ్వ అప్డేట్: నారాయణపేట జూన్ 7**

నారాయణపేట జిల్లా, మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఎల్బీ కాలనీకి వెళ్లే రహదారి వద్ద, మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న మంచినీటి పైపులైన్ తరచూ పగిలిపోవడంతో తాగునీరు వృథా అవుతోంది. అంతేకాకుండా మురుగు నీరు కలిసే ప్రమాదం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఈ పైపులైన్‌కు గత ఒక నెలలో ఇప్పటికే మూడుసార్లు మరమ్మతులు చేపట్టినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదు. మరమ్మతులు చేసిన కొద్ది రోజులకే మళ్లీ పైపులు పగిలిపోవడం వల్ల పనుల నాణ్యతపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఫిట్టర్ వర్కర్ నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ అధికారులు అతనిపై చర్యలు తీసుకోకుండా, అతను చెప్పిన వివరాల ఆధారంగా బిల్లులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే పనికి పదేపదే ఖర్చు చేస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 16వ వార్డు కౌన్సిలర్ కూడా ఈ సమస్యపై ఎందుకు స్పందించడం లేదని, ఫిట్టర్ వర్కర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పనులు సక్రమంగా జరగకపోయినా అతనిపై ఎందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ కార్యాలయం సమీపంలోనే ఇంత నిర్లక్ష్యంగా పనులు జరుగుతుంటే, సాధారణ ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల డబ్బుతో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత ఉండాలని వారు కోరుతున్నారు. అందువల్ల మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మరియు సంబంధిత అధికారులు ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, పనులను సక్రమంగా నిర్వహించని ఫిట్టర్ వర్కర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కొత్త సిబ్బందిని నియమించి శాశ్వత పరిష్కారం కల్పించాలని మక్తల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, పనుల నాణ్యతను పట్టించుకోకుండా పదేపదే బిల్లులు మంజూరు చేసిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించి, అవసరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాధనాన్ని కాపాడుతూ, ప్రజలకు నాణ్యమైన తాగునీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలని మక్తల్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## లారీల కోసం రోడ్ ఎక్కిన అధికారులు

**చిన్న శంకరంపేట జూన్ 7 ఆశ్వ అప్డేట్స్...**

ఈనెల 8వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం వర్షం వస్తే తడవకుండా టార్పాలిన్లను కప్పుకోవాలని తహశీల్దార్ మాలతి తెలిపారు, చిన్న శంకరంపేట మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీల సమస్యతో దాన్ని అంకుల్ అలాగే ఉండడంతో ఈనెల 8వ తేదీ వరకు దాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో దాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించేందుకు అధికారులు రోడెక్కారు స్థానిక తహశీల్దార్ మాలతి ఎస్సై శివానందం లు తమ సిబ్బందితో మండల కేంద్రంలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయ సమీపంలో చేగుంట మెదక్ రహదారిపై లారీలను ఆపి మల్లుపల్లి, చందాపూర్, రుద్రారం, గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలకు తరలించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాలతి మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం సంచులలో నింపి వర్షం వస్తే తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచుకోవాలని రేపటి వరకు సమీపంలో ఉన్నటువంటి రైతు వేదికలలోకి ధాన్యాన్ని తరలించాలని, రైతు వేదికలలో కూడా ధాన్యం పూర్తిగా వినడంతో మిగిలిన ధాన్యాన్ని వర్షం పడితే తడవకుండా టార్పాలిన్లను కప్పి ఉంచాలని ఆమె నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి, ఎస్సై శివానందం, ఆర్ఐ రాజు,తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,




# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు... తస్మాత్ జాగ్రత్త: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

- **లోన్ యాప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు**
- **సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి – NCRP పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి**




**ఆశ్వ అప్డేట్: నారాయణపేట జూన్ 7**

ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారు చూపించే మోసపూరిత ఆశలు, ప్రకటనలు, ఆఫర్లకు లోనుకాకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా అధిక లాభాల పేరుతో పెట్టుబడులు పెట్టించి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ప్రకటనలు, వాట్సాప్ సందేశాలు, అపరిచిత వ్యక్తుల సూచనలను నమ్మి ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టరాదని సూచించారు. "మీరు పెట్టుబడి పెట్టండి... మీ బంధుమిత్రులతో కూడా పెట్టుబడి పెట్టించి భారీ లాభాలు పొందండి" అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్‌మెంట్ పథకాలు పూర్తిగా మోసపూరితమైనవేనని హెచ్చరించారు.

ఎవరైనా అపరిచిత వ్యక్తులు క్యూఆర్ కోడ్ పంపించి స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెబితే నమ్మరాదని తెలిపారు. డబ్బులు పొందడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం లేదని, అలాంటి సందేశాలు సైబర్ మోసాలకు సంకేతమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లోన్ యాప్స్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. లోన్ యాప్‌లను మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసిన వెంటనే ఫోన్‌లోని కాంటాక్టులు, ఫోటోలు, వ్యక్తిగత వివరాలు, ఇతర సమాచారం సేకరించి తర్వాత వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల అనుమతి లేని లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవద్దని సూచించారు. లోన్ యాప్ వేధింపులకు గురైన వారు మానసికంగా కుంగిపోవద్దని, క్షణికావేశాలకు లోనుకావద్దని ఎస్పీ తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులకు విషయం తెలియజేసి పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు లేదా వేధింపుల విషయంలో వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100కు కాల్ చేయాలని కోరారు. కస్టమర్ కేర్ నంబర్ల కోసం గూగుల్‌లో వెతికి వచ్చే నంబర్లను నమ్మరాదని, సంబంధిత సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న నంబర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నకిలీ కస్టమర్ కేర్ నంబర్ల ద్వారా కూడా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు. పండుగలు, ప్రత్యేక ఆఫర్ల సమయంలో షాపింగ్ మాల్స్, దుకాణాల్లో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫోన్ నంబర్లు, ఈమెయిల్ ఐడీలు వంటి వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా వీడియో కాల్స్ చేసి ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకర చిత్రాలుగా మార్చి బంధువులకు పంపిస్తామని, యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లాటరీలు, గిఫ్ట్‌లు, కేవైసీ అప్‌డేట్‌లు, బ్యాంక్ ఖాతా ధృవీకరణ పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. అపరిచిత లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు తాము అప్రమత్తంగా ఉండటమే కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోరారు.

## సివిల్స్ లో 'ఫేస్ అథెంటికేషన్' సక్సెస్

**ఆశ్వ అప్డేట్స్**



సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో నకిలీ అభ్యర్థులను అరికట్టేందుకు UPSC ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీని విజయవంతంగా అమలు చేసింది. మే 24న జరిగిన ప్రిలిమినరీ పరీక్షలో ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు కమిషన్ తాజాగా ప్రకటించింది. అప్లికేషన్ ఫారమ్ లోని ఫోటోను, అడ్మిట్ కార్డ్ లోని అభ్యర్థి ఫోటోతో ఈ యాప్ సరిపోల్చుతుందని తెలిపింది. NeGD సహకారంతో యూపీఎస్సీ ఈ యాప్ ను సొంతంగా అభివృద్ధి చేసింది.

## ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్లి కంటి ఆపరేషన్లు చేయించుకోండి..

- **మహిళలు వృద్ధులకు ఆత్మీయ భరోసా..**
- **14వ విడత ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి..**




**మునుగోడు, ఆశ్వ అప్డేట్స్**

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మర్రిగూడ మండల ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవసారి ఏర్పాటుచేసిన 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి .. వైద్య శిబిరానికి కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్క మహిళలను వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వ్యక్తిగత బాగోగులు కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.. కంటి చికిత్సకు ఎంపికైన వారికి భయపడకుండా చికిత్స చేయించుకొండని ధైర్యం చెప్పారు..కంటి ఆపరేషన్ చేయించుకుంటే ప్రతి ఒక్కరికి చూపు బాగా కనిపిస్తుందని,ఆపరేషన్ అవసరం లేని వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు కూడా ఇస్తామన్నారు.. ఆపరేషన్లకు వెళ్లేవారు టెన్షన్ పడకుండా,భయపడకుండా ఉంటేనే ఆపరేషన్ సక్సెస్ అవుతుందని..సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 9766 మందికి కంటి పరీక్షలు చేయించి,2198 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించామని,4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని గుర్తు చేశారు...వేలమందికి ఆపరేషన్ చేయించామని ముందు ముందు ఇంకా చేయిస్తామని,ఆపరేషన్లకు ఎంపికైన వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు... వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు...






## అవయవదానంపై అవగాహన పెంచాలి: డీజీపీ సీవీ ఆనంద్

**తెలంగాణ , ఆశ్వ అప్డేట్స్:**

ప్రపంచ అవయవ మార్పిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవయవదానం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అపోలో ఆస్పత్రుల సీఈవో తేజస్వి రావు కూడా పాల్గొన్నారు. అవయవ దానం అనేది ఒక వ్యక్తి అందించగలిగే గొప్ప బహుమతి అని, అవయవాల అవసరానికి, లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



## కాంగ్రెస్ పాలనలో చెరువులను తలపిస్తున్న రహదారులు!

**ఆశ్వ అప్డేట్స్ జూన్ 07:**

నేతాజీ కాలనీ మెయిన్ రోడ్ నుండి విలేజ్ రోడ్ లింక్ రోడ్ దుస్థితి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పూర్తిగా గాలికొదిలేశారు. "ఎక్కడ చూసినా గుంతలమయమే" అన్న చందంగా రోడ్ల దుస్థితి తయారైంది. ప్రధాన కూడళ్లు, కాలనీల రోడ్లు కనీసం నడవడానికి కూడా వీల్లేని విధంగా మారాయి వర్షం పడితే గుంతలు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక కాలనీ అసోసియేషన్లు, ప్రజలు మొరపెట్టుకుంటున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు అని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ గుంతలను పూడ్చి, కొత్త రోడ్లను నిర్మించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం ఆపాలి అని హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి డిమాండ్ చేశారు.

## శ్రీశైలం డ్యామ్ దగ్గర 5కి.మీల భారీ ట్రాఫిక్.. అంతా ఆ బస్సు వల్లే!

**శ్రీశైలం, ఆశ్వ అప్డేట్స్**

శ్రీశైలం డ్యామ్ దగ్గర 5 కిలోమీటర్ల మేరా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. శ్రీశైలం జలాశయం మలుపు దగ్గర ఒక టూరిస్టర్ బస్సు బురదలో నిలిచిపోయింది. అది అటూ ఇటూ కదలట్లేదు. దాన్ని కదపడం కుదరట్లేదు.

జలాశయం నుంచి అటువైపు దోమలపెంట చెక్ పోస్టు, ఇటువైపు సుండిపెంట వరకూ ట్రాఫిక్ జామ్ ఉంది. వాహనాలు ఎటూ కదల్లేని పరిస్థితి ఉంది.

ఆ బస్సును పక్కకు జరిపితే తప్ప.. ట్రాఫిక్ క్లియర్ అవ్వదు. కానీ అది సాధ్యం కావట్లేదు. ఇటీవల అక్కడ కురిసిన వర్షాల వల్ల కొంత బురద ఏర్పడింది. ఇప్పుడు అక్కడే

శ్రీశైలం డ్యామ్ దగ్గర అన్నీ మలుపులే ఉంటాయి. ఇటు తెలంగాణ, అటు ఏపీ.. రెండువైపులా.. ఘాట్ రోడ్డు నుంచి.. మలుపుల ద్వారా.. డ్యామ్ దగ్గరకు వాహనాలు వస్తాయి. డ్యామ్ పక్క నుంచి.. వెళ్తూ.. నదిపై ఉన్న వంతెనను దాటుతాయి. ఈ క్రమంలో.. రోడ్డు చిన్నగా ఉంటుంది. ఎక్కడైనా, ఏదైనా వాహనం ఆగితే, ఇక ఇబ్బందే. ఇప్పుడు అదే జరిగింది. దీని వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

ఆ బస్సును పక్కను తప్పించినా.. వెంటనే ట్రాఫిక్ క్లియర్ అవ్వదు. ఎందుకంటే రెండువైపులా వాహనదారులు తామే ముందు వెళ్లాలని దూకుడుగా ముందుకొస్తారు. దాంతో.. ఎటూ ప్లేస్ ఉండదు. దాంతో ట్రాఫిక్ సమస్య వెంటనే తొలిగే అవకాశం తక్కువ. పూర్తిగా ట్రాఫిక్ క్లియర్ అవ్వాలంటే.. రాత్రివరకూ పట్టే పరిస్థితులు ఉండగలవు. అందువల్ల శ్రీశైలం డ్యామ్ వైపుగా వెళ్లాలనుకునేవారు అప్రమత్తం అవ్వాలి.







# మిల్కా సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో 40 మంది ఆర్మీ అభ్యర్థులకు సన్మానం

- **ఉచిత అక్కడ ఏర్పాటు చేయడం గొప్ప విషయం**
- **ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్**

**ఆశ్వి అప్డేట్:**
**నారాయణపేట జూన్ 7**

ఈరోజు నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామం లో మిల్కా సింగ్ అకాడమీ పల్లె పల్లె కు అట ఆధ్వర్యంలో మొన్న జరిగిన భారత ఆర్మీ ఎంపిక లో అకాడమీ నుండి 40 మంది అగ్నివీర్ లుగా ఎంపిక కావడం జరిగింది వీరందరిని బాప న్ పల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో భారత అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత శ్రీ రమేష్ గారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో యిలా అకాడమీ ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ యిచ్చి ఆర్మీ కి ఎంపిక చేయడం గొప్ప విషయం అన్నారు అదే విధంగా ఈ అకాడమీ డైరెక్టర్ కావాలి మ హేష్ మరియు సభ్యులు ఉదయ్ కిరణ్ లను అభినందించారు దేశ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు ఈ అకాడమీ అభివృద్ధి సహాయం అందిస్తాను అన్నారు, అదే విధంగా ఈ కార్యక్రమం లో బాప న్ పల్లి గ్రామ సర్పంచ్. తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామానికి ఈరోజు ఇండియా అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ సార్ రావడం మనకు గర్వకారణం రమేష్ సార్ పుల్లెల గోపీచంద్, సానియా మీర్జా, పీవీ సింధు గార్లకు కోచ్ గా శిక్షణ యిచ్చారు భరత్ తరపున ఓలంపిక్స్ లో పథకాలు వచ్చుటకు కృషి చేశారు గ్రామీణ ప్రాంతం లో ఎంతో మంది ని గుర్తించి వారిని క్రీడాకారులగా తయారు చేసారు వారికీ ధన్యవాదములు అన్నారు, మా గ్రామం లో ఈ అకాడమీ ద్వారా ఇప్పటి వరకు 100 మంది ఎంపిక కావడం జరిగింది దీనికి కృషి చేసిన మ హేష్, ఉదయ్ లను అభినందించిన గవి నో ళ్ల శ్రీనివాస్, గ్రామీణ ప్రాంతం లో ఉన్న వారికీ శిక్షణ యిచ్చి సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు, ఈ అకాడమీ కి పూర్తి సహాయం అందిస్తాము అన్నారు, ఈ కార్య క్రమం లో ఈనాడు లక్ష్య సంస్థ ప్రతి నిధులు దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, PET రమ ణ,రఘూవేంద్ర రెడ్డి మాజి సర్పంచ్ దేశాయ్ పల్లి సత్యనారాయణ రెడ్డి, నాగేందర్, సంస్థ ఫాకల్టీ ప్రభాకర్ సార్, కృష్ణా RMP వైద్యులు వెంకట్రాములు, ముంకన్ పల్లి మజి సర్పంచ్ మొగుళప్ప ఆర్మీ కి ఎంపిక అయినా 40 మంది అగ్నివీర్ లు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు



## ఆమె.. ఒక విజేత పుస్తకాన్ని ఆవిష్కరించిన జేడీ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, జూన్ 7:**

ప్రముఖ రచయిత్రి పింగిలి కవితారెడ్డి రచించిన "ఆమె.. ఒక విజేత" పుస్తకాన్ని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీ నారాయణ ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని జేడీ ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జేడీ లక్ష్మీనారాయణతో పాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పింగిలి కవితా రెడ్డి తాజాగా రచించిన ఆమె.. ఒక విజేత పుస్తకంతో పాటు గతంలో రచించిన తొలి అడుగు,అంతరంగాలు..అనంతరంగాలు పుస్తకాలను కూడా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచురించినట్లు తెలిపారు. మనిషిలోని భావాలను ప్రకటించడానికి చాలా మాధ్యమాలు ఉన్నాయని, రచయిత్రి కవితా రెడ్డి వాటిని పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. జీవితంలో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ, జీవన పోరాటం చేస్తున్న మహిళలకు ఈ పుస్తకం ఒక దిక్సూచిలా పనిచేస్తుందని అన్నారు. డాక్టర్ అనంత లక్ష్మి మాట్లాడుతూ... సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలతో పాటు.. వాటిని అధిగమించి ఎలా విజేతలుగా నిలవాలో ఈ పుస్తకంలో కవితా రెడ్డి పొందుపరిచినట్లు తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు నాగ మోహన్, సుప్రియ, అరుణ, సాయి, దేవిక, రాజు, దేవేందర్, నరేష్, ఛాయాదేవి, రోషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియా టీ20 జట్టులో భారీ మార్పులు..

**ఆశ్వి అప్డేట్స్**

టీ20 జట్టులో బీసీసీఐ పెను మార్పులు చేసింది. ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలతో పాటు ఏషియన్ గేమ్స్‌కు సరికొత్త జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌లకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా, తిలక్ వర్మను వైస్ కెప్టెన్‌గా నియమించారు.అయితే అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఎంపికే, ఐపీఎల్‌లో పరుగుల వరద పారించిన ఈ కుర్రాడు.. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేస్తూ భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సరికొత్త జట్టు విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం. సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ కొత్త చరిత్ర సృష్టించాడు, భారత క్రికెట్‌లో కొత్త యుగానికి నాంది పలికింది. కేవలం 15 ఏళ్ల వయసులోనే బీహార్ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికై చరిత్ర సృష్టించాడు. గతంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల 205 రోజులకు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశారు. జూన్ 26 నుంచి ఐర్లాండ్‌తో ప్రారంభమయ్యే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ ఆడితే, భారత్ తరపున అతి పిన్న వయసులో డెబ్యూ చేసిన క్రికెటర్‌గా సచిన్ టెండూల్కర్




పేరిట ఉన్న 36 ఏళ్ల రికార్డు చెరిపేసాడు .

**శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ పగ్గాలు:**
ఇప్పటివరకు టీ20 కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమిస్తూ బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది.ఇక శ్రేయస్ ఐపీఎల్‌లో కోల్‌కతా, పంజాబ్ జట్లను అద్భుతంగా నడిపించిన అనుభవం ఉండటంతో సెలక్టర్లు అతని వైపు మొగ్గు చూపారు. యువ ఆటగాడు తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

**సీనియర్లకు షాక్.. భారీ మార్పులు:**
ఈ సరికొత్త టీ20 జట్టులో హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాళ్లకు చోటు దక్కలేదు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణాలకు జట్టులో స్థానం కల్పించారు. అలాగే దేశవాళీ, ఐపీఎల్‌లో అదరగొట్టిన ప్రిన్స్ యాదవ్‌కు కూడా తొలిసారి పిలుపు వచ్చింది.

**ఆర్‌సీబీ ఆటగాళ్లకు మొండిచేయి:**
ఈసారి జట్టు ఎంపికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయర్లకు పెద్ద షాక్ తగిలింది. ఆర్‌సీబీ మినహా మిగిలిన అన్ని ఐపీఎల్ జట్ల నుండి ఎవరో ఒకరు టీమిండియాకు ఎంపికయ్యారు. ఆర్‌సీబీని ఐపీఎల్‌లో ముందుండి నడిపించిన రజత్ పాటిదార్, నిలకడగా రాణించిన దేవదత్ పడిక్కల్‌ను సెలక్టర్లు పూర్తిగా పక్కన పెట్టేయడం నెటిజన్ల మధ్య పెద్ద చర్చకు దారితీసింది. వచ్చే టీ20 వరల్డ్ కప్ సైకిల్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ జట్టులో భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోంది. సీనియర్లను పక్కన పెట్టి కుర్రాళ్లకు, ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం ఒక సాహసోపేతమైన నిర్ణయమే. మరి శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఈ సరికొత్త యంగ్ ఇండియా.. ఇంగ్లండ్, ఐర్లాండ్ గడ్డపై ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

# రేవంత్‌కు రైతుల శాపం తప్పదు..

**హైదరాబాద్, జూన్7:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా, రాబోయే రోజుల్లో వంద సీట్లతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవడమే దీనికి ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.

**రైతు బంధుపై నిర్లక్ష్యం.. కేసీఆర్ పాలనే ఆదర్శం**
ఎన్నికల సమయంలో ఇచ్చిన స్కాలర్‌షిప్‌లు, రైతు బంధు వంటి అనేక కీలక హామీలను ఈ ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదని హరీష్ రావు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఏ ఒక్క రైతు కూడా రేవంత్ రెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ కేవలం ఓట్ల కోసం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టలేదని, రైతులపై ఉన్న గుండె నిండా ప్రేమతోనే దానిని అమలు చేశారని గుర్తు చేశారు. తమ పాలనలో 11 విడతల్లో ఏకంగా 73 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా గుళ్లలో ఒట్లు వేస్తూ హామీలు ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడం లేదని విమర్శించారు.

**సంక్షోభంలో వ్యవసాయ రంగం**
కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎరువుల కొరత అనేదే లేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు క్యూ లైన్లలో నిలబడి ఎరువులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# మహిళలకు 33%రిజర్వేషన్ల విషయమై మాట తప్పిన నారా లోకేష్

- **రాజ్యసభ కు ఒక్క మహిళను కూడా ఎంపిక చేయకపోవడం దారుణం**
- **ఇప్పటికే స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడి కుమారుడికి రాజ్యసభ స్థానం ఎందుకు?**
- **నారా లోకేష్ అనాలోచిత నిర్ణయాలు వల్ల భవిష్యత్తులో పార్టీ మనుగడకే ప్రస్నార్థకం**
- **జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైంది**
- **తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన వ్యాఖ్యలు**

**విశాఖపట్నం:**

మహిళలకు 33% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ కేవలం తొమ్మిది రోజుల్లోనే మాట తప్పారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఆదివారం ఉదయం జీవీఎంసీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన మీడియాతో ఇదే విషయమై మాట్లాడుతూ.. రాజ్యసభకు నాలుగు స్థానాలు కేటాయించాల్సి ఉండగా ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించా




రన్నారు. మిగిలిన మూడు స్థానాలలో తెలుగు దేశం పార్టీకి చెందిన అగ్రవర్ణ వ్యక్తులకే సీట్లు కేటాయించడం దారుణం అని వ్యాఖ్యనించారు. తమకు 33% రిజర్వేషన్ అని లోకేష్ ప్రకటించిన వెంటనే అతని ఫోటోలకు క్షీరాభిషేకాలు చేసిన మహిళలు ఇప్పుడు లోకేష్ వైఖరిపై ఎలా స్పందిస్తారో చూడాలన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడికి సీటు కేటాయింపు పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మొత్తం మీద చూసినట్లయితే కేవలం లోకేష్ టీమ్ కే చెందిన ముగ్గురే వ్యక్తులకు రాజ్యసభ సీట్లు కేటాయించడం బట్టి పార్టీలో చంద్రబాబు నాయుడు టీమ్ ప్రాబల్యం తగ్గుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నదని పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ



కార్యనిర్వాహక అధ్యక్షుడుగా ఉన్న నారా లోకేష్ అనాలోచిత నిర్ణయాలు భవిష్యత్తులో ఆ పార్టీ మనుగడకే ప్రస్నార్థకం చేస్తాయని హెచ్చరించారు. గతంలో తెలంగాణలో తెలుగు దేశం పార్టీ పతనం కావడానికి లోకేష్ కారణమని ఆరోపించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని.. ఈ నేపథ్యంలో 2029 ఎన్నికలలో పార్టీ ఓటమి ఖాయమని అంచనా వేశారు. తెలుగుదేశం పార్టీని విపత్కర పరిస్థితుల నుంచి కాపాడాలంటే అన్న నందమూరి తారక రామారావు వారసుడు.. జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

**అమరావతి మహిళకు సీటు కేటాయించాలి**
నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లలో భాగంగా వెంటనే మహిళకు రాజ్యసభ సీటు కేటాయించాలని అది కూడా అమరావతి ప్రాంతానికి చెందిన మహిళకు కేటాయించాలన్నారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం ఐదు సంవత్సరాల పాటు గత ప్రభుత్వ హయాంలో మహిళలు వీరోచితమైన పోరాటం చేశారన్నారు. ఆ మహిళల పోరాటానికి గుర్తింపు దక్కాలంటే అమరావతి ప్రాంతానికి చెందిన మహిళకు ఖచ్చితంగా రాజ్యసభ సీటును కేటాయించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అదేవిధంగా ఒక స్థానాన్ని తప్పనిసరిగా బీసీ అభ్యర్థులకు కేటాయించాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు.

**వంగవీటి రాధాను విస్మరించారా?**
కాపు కుల సింహం వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధాను విస్మరించారా? అని బి.వి. రామ్ ప్రశ్నించారు. వంగవీటి రాధాకు తగిన రాజకీయ ప్రాధాన్యం ఇస్తామని చెప్పిన టీడీపీ ఇప్పుడు రాజ్యసీట్ల కేటాయింపులో మొండి చేయి చూపిందని రామ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో సానా సతీష్ కు కేటాయించిన రాజ్యసభ స్థానాన్ని వంగవీటి రాధాకు ఇవ్వాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోందన్నారు.



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవు...

- **టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్**

**చిన్న శంకరంపేట జూన్ 7**
**ఆశ్వి అప్డేట్స్...**

చిన్న శంకరంపేట డివిజన్ నెంబర్ 5 లో నీటిపారుదల శాఖ డి ఈఈ గా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఈ బాధ్యతలు నిర్వహించిన ప్రదీప్ రెడ్డి ను సాధారణ బదిలీలో భాగంగా బదిలీ కావడంతో కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ హాజరై బదిలీపై వెళ్తున్న అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పవని విధి నిర్వహణలో నిర్వహించిన విధులు చేపట్టిన పనులు ఎల్లప్పుడూ గుర్తుంటాయని ఎక్కడ విధులు నిర్వహించిన శాశ్వతంగా గుర్తుండే విధంగా పనులు చేసి ప్రజల మండలాలను పొందాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్ తో పాటు ఏఈఈ వాసుదేవ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణకు సన్మానం

**గజ్వేల్ జున్ 07, (ఆశ్వి అప్డేట్స్)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అయిత సత్యనారాయణకు ఆదివారం అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సురేష్ , నూతన పాలకవర్గానికి అభినందనలు తెలుపుతూ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అయిత సత్యనారాయణ నాకు చిన్ననాటి మిత్రుడు అని, ప్రతినిత్యం సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ, భక్తి భావం సేవాభావం కలగలిగిన అయిత సత్యనారాయణ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని వారికి అలాగే నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, భద్రయ్య, గుడాల శంకర్, వెంకటేష్, సిద్దేశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**గజ్వేల్ జున్ 07, (ఆశ్వి అప్డేట్స్ )**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.నాగరాజు వ్యవసాయ విస్తరణ అధికారి .నర్సింలు బదిలీపై వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం బూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం,సర్పంచ్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.నాగరాజు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వారు గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ రాజు,ఉప సర్పంచ్ కిషోర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ అబ్దుల్, వార్డు సభ్యులు, గ్రామ స్తాయి సిబ్బంది,యువకులు పాల్గొన్నారు




రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ మినరల్స్ సంస్థ గిరెడ్మెట్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాస్కోలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ & రేర్ ఎర్త్ ఎలిమెంట్ (REE) రిఫైనింగ్ హబ్ ను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. భారతదేశంలో విస్తరిస్తున్న భారతదేశపు విస్తరిస్తున్న EV, పవన విద్యుత్ మార్కెట్లకు సరఫరా చేయడానికి, గిరెడ్‌మెట్ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఉపయోగించి, నెల్లూరులో ఫుల్ సైకిల్ రేర్‌ఎర్త్ శాశ్వత అయస్కాంతాల తయారీ కోసం నియోడైమియం మాగ్నెట్ (NdFeB) ఉత్పత్తి కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని విన్నవించారు.





# రామమందిరంలో కానుకలు మాయం?


## అఖిలేష్ సంచలన వ్యాఖ్యలు..

**ఉత్తరప్రదేశ్, జూన్7:** ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల కానులకు అదృశ్యమయ్యాయని ఆరోపించారు. ఎక్స్ పోస్టులో ఆయన ఈ సంచలన ఆరోపణలు చేశారు. 'రామ మందిరానికి సమర్పించిన కోట్ల రూపాయల కానుకలు గల్లంతవ్వడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీరాముని భక్తులకు అత్యంత సున్నితమైన వార్త. ఇది ఆలయ ట్రస్టుకు తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితి. దీనిపై వివరణ ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యావత్ సనాతన సమాజానికి శ్రీరామునిపై ఉన్న ప్రగాఢ విశ్వాసానికి ఇది నేరుగా సంబంధించిన విషయం కాబట్టి, కోర్టు సుమోటోగా ఈ కేసును స్వీకరించాలని అభ్యర్థిస్తున్నాము. ప్రభుత్వ మౌనం అనుమానాస్పదంగా ఉంది." అని ట్వీట్ చేశారు. ఎస్పీ అధినేత చేసిన ఆరోపణలపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్పందించలేదు. ఈ వార్త వైరల్ అయిన తర్వాత ట్రస్ట్ నుంచి ఎలాంటి వివరణ, ఖండన రాలేదు. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ కూడా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. మరికొన్ని నెలల్లో ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎలక్షన్లు రాబోతున్న నేపథ్యంలో అఖిలేష్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి

# వారణాసి నుంచి మాంసం దుకాణాలు అవుట్

## నగర శివార్లలోకి మార్చాలని నిర్ణయం..

## ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు..



**వారణాసి జూన్ 7:** వారణాసి మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నగరం నుంచి మాంసం దుకాణాలను తరలించే ప్రణాళికకు ఓకే చెప్పింది. వచ్చే 6 నెలల్లో దుకాణాలను నగర శివార్లకు తరలించాలని నిర్ణయించింది. నగర పరిశుభ్రత, పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మేయర్ అశోక్ తివారీ అధ్యక్షతన జరిగిన కార్పొరేషన్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మాంసం, చేపల మార్కెట్లను తొలి దశలో నగరంలోని 5 ప్రాంతాలకు తరలించాలని భావిస్తున్నారు. రామ్‌నగర్, సుజాబాద్, గణేశ్‌పూర్, అవ్లేశ్‌పూర్, శివ్‌పూర్ ప్రాంతాలకు షాపుల్ని తరలిస్తారు. ప్రస్తుతం వారణాసి నగర పరిధిఇలో సుమారు 350 నుంచి 400 వరకు మాంసం, చేపల దుకాణాలు ఉన్నాయి. వీటిని శివార్లకు తరలించడం ద్వారా పరిశుభ్రత మెరుగుపరచడంతో పాటు మార్కెట్ల నిర్వహణ సులువు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఈ నిర్ణయంపై వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాలను నగరం బయటకు తరలిస్తే వినియోగదారులు రోజూవారీ కొనుగోళ్ల కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుందని అంటున్నారు. వ్యాపారులు, ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని అధికారుల్ని కోరుతున్నారు.

# మెట్రోలో సీఎం డీకే ప్రయాణం



**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటక సీఎం డీకే శివ కుమార్ ఆదివారం నమ్మ మెట్రోలో ప్రయాణించి ప్రజా రవాణాపై రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చాటి చెప్పారు. విధానసౌధ నుంచి కనకపుర రోడ్ టెర్మినల్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించిన ఆయన, సుస్థిర పట్టణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బెంగళూరులో కొనసాగుతున్న అన్ని మెట్రో ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నగర ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, విశ్వసనీయమైన అనుసంధానాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బెంగళూరు వంటి మహానగర అభివృద్ధికి ప్రపంచ స్థాయి ప్రజా రవాణా వ్యవస్థ అత్యంత అవసరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నగర భవిష్యత్తు వృద్ధి, ఆర్థిక పురోగతి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు సమర్థవంతమైన రవాణా కీలకమని చెప్పారు. అందుకే మెట్రో విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

# చమురు మార్కెట్‌ను శాసించేది భారత్

- 2035 నాటికి భారత్ వాటానే 50 శాతం ఉంటుంది..
- రష్యా చమురు సంస్థ సీఈఓ కీలక వ్యాఖ్యలు..



**మాస్కో, జూన్7:** భారత్‌ను ఉద్దేశించి రష్యా ప్రభుత్వ చమురు దిగ్గజం రోస్‌నెఫ్ట్ సీఈఓ ఇగోర్ సెచిన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో మాట్లాడిన ఆయన.. ప్రపంచ చమురు రంగంలో భారత్ భవిష్యత్తు పాత్రపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే దశాబ్దంలో ప్రపంచ చమురు డిమాండ్ పెరుగుదలలో దాదాపు 50 శాతం వాటా భారత్‌దే అని అంచనా వేశారు. 2035 నాటికి భారత చమురు వినియోగం రోజుకు సుమారు 8 మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంటుందని, ఇది ప్రస్తుత స్థాయిలో పోలిస్తే 44 శాతం పెరుగుదల అని ఆయన చెప్పారు. ఇదే సమయంలో, అంతర్జాతీయ ఇంధన సంస్థ(ఐఈఏ) అంచనాల ప్రకారం, ప్రపంచ చమురు డిమాండ్ కేవలం 5 శాతం మాత్రమే పెరుగుతుందని సెచిన్ అన్నారు. దీంతో రాబోయే రోజుల్లో చమురు మార్కెట్‌లో భారత్ అత్యంత కీలక వృద్ధి కేంద్రంగా మారబోతున్నట్లు చెప్పారు. 2022 ఏప్రిల్ ననుంచి రష్యా నుంచి భారత్, చైనాలు చమురు దిగుమతి చేసుకోవడం వల్ల గణనీయంగా ఆర్థిక ప్రయోజనం పొందాయని సెచిన్ వెల్లడించారు. ఈ లాభాల విలువ 40 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అన్నారు. రష్యాతో కొనసాగుతున్న ఇంధన భాగస్వామ్యం వల్ల స్థిరమైన సరఫరా సాధ్యమైందని, ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థలో రష్యాను పెట్టడం సాధ్యం కాదని తెలిపారు. హార్ముజ్ జలసంధి ద్వారా జరిగే చమురు, గ్యాస్ రవాణాకు అంతరాయం కలిగితే, ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉంటుదని సెచిన్ హెచ్చరించారు. ముఖ్యంగా భారత్, ఆగ్నేయాసియా దేశాలు ఈ ప్రభావాన్ని ఎదుర్కొంటాయని అన్నారు. ఇంధన సంక్షోభం కారణంగా ఎరువుల ధరలు పెరగడం ద్వారా ఆహార ధరలపై కూడా తీవ్ర ప్రభావం పడొచ్చని ఆయన అన్నారు

# వారసత్వ కట్టడానికి పునర్జీవం

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చారిత్రక బావి పునరుద్ధరణ

## సీఐఎస్ఎఫ్ సేవలకు ప్రశంసలు



**బెంగళూరు, జూన్ 7:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది చారిత్రక వారసత్వ పరిరక్షణలో విశేష కృషి చేశారు. బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది నంది కొండల సమీపంలో ఉన్న చారిత్రక "క్వీన్స్ బాత్" బావిని పునరుద్ధరించి కొత్త జీవం పోశారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక నిర్మాణాన్ని పునరుద్ధరించడం ద్వారా భారత సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం ఈ రాతి నిర్మిత మెట్ల బావి టిప్పు సుల్తాన్ కాలం నాటిదిగా భావిస్తున్నారు. కాలక్రమేణా దట్టమైన చెట్లు, పొదలు పెరగడంతో పాటు నిర్లక్ష్యానికి గురికావడంతో ఈ చారిత్రక నిర్మాణం కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంది. దీనిని గుర్తించిన సీఐఎస్ఎఫ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి బావిని శుభ్రపరిచి పునరుద్ధరించారు. పునరుద్ధరణ పనుల్లో భాగంగా బావి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు చారిత్రక నిర్మాణం అసలు రూపాన్ని కాపాడే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ వారసత్వ కట్టడం మళ్లీ సందర్శకులకు అందుబాటులోకి వచ్చింది. స్థానికులు, చరిత్రాభిమానులు ఈ చర్యను అభినందిస్తున్నారు. దేశంలోని కీలక మౌలిక వసతుల రక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సీఐఎస్ఎఫ్, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వ సంరక్షణలో కూడా చురుకైన పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు. భద్రతా విధులకు మాత్రమే పరిమితం కాకుండా దేశ వారసత్వ సంపదను కాపాడడంలో కూడా తమ బాధ్యతను గుర్తించి పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ సేవ అనేది కేవలం భద్రత కల్పించడానికే పరిమితం కాదని, పర్యావరణం, సంస్కృతి, చారిత్రక సంపద పరిరక్షణ కూడా అందులో భాగమేనని సీఐఎస్ఎఫ్ స్పష్టం చేసింది. నంది కొండల సమీపంలోని ఈ చారిత్రక బావి పునరుద్ధరణ దేశ వారసత్వ పరిరక్షణలో ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.




# నేడు ఇండియా కూటమి సమావేశం

## 23 పార్టీలు వస్తాయన్న కాంగ్రెస్

## టీఎంసీ, డీఎంకే ఓటముల తర్వాత తొలి భేటీ..

**న్యూ ఢిల్లీ, జూన్7:** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు ఇండియా కూటమి భేటీకి సిద్ధమైంది. రేపు ( జూన్ 08)న ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరగనుంది. గత రెండు సమావేశాలు కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాసాల్లో జరినప్పటికీ, రేపటి సమావేశానికి తటస్థ వేదికను ఎంచుకున్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలో టీఎంసీ, తమిళనాడులో స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే ఓడిపోయిన తర్వాత ఈ భేటీ జరుగుతుండటంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. టీఎంసీ సంక్షోభం నేపథ్యంలో మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలు ఈ సమావేశానికి హాజరుకాబోతునున్నారు. మరోవైపు, తమిళనాడులో విజయ్ ప్రభుత్వంలో కాంగ్రెస్ చేరడంతో, కాంగ్రెస్-డీఎంకే మధ్య విభేదాలు స్పష్టంగా బయటపడ్డాయి. దీంతో ఈ సమావేశానికి తాము రావడం లేదని డీఎంకే ఇప్పటికే ప్రకటించింది. ఈ సమావేశానికి 23 పార్టీలు హాజరవుతాయని కాంగ్రెస్ తెలిపింది. కాంగ్రెస్ తీరుపై అసంతృప్తితో ఉన్నప్పటికీ సీపీఎం మాత్రం ఈ సమావేశానికి హాజరుకానుంది. పినరయి విజయన్, బీజేపీలు కుమ్మక్కు అయ్యాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ రెండు రోజుల క్రితం ఖర్గేకు లేఖ రాశారు. ఈ సమావేశాని ఫరూఖ్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ కూడా సమావేశానికి వస్తున్నట్లు చెప్పింది. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌లు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇతర చిన్నాచితక పార్టీలు సమావేశానికి వస్తున్నట్లు చెప్పాయి. ఓటమి తర్వాత, కాంగ్రెస్ స్నేహాన్ని మమతా బెనర్జీ పార్టీ కోరుకుంటోంది. తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) చీలికగా మారడంతో ఆమె కాంగ్రెస్ సాయాన్ని కోరుతోంది. ఇక ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన యూబీటీ వర్చువల్‌గా సమావేశంలో పాల్గొంటామని చెప్పింది.


# దేశాన్ని విభజించొద్దు మనమంతా భారతీయులం

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కిరణ్ రిజిజు కౌంటర్

**న్యూఢిల్లీ, జూన్7:** ఉత్తర-దక్షిణ భారతదేశం మధ్య విభజన ప్రేరేపిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. దేశాన్ని ఇలా విభజించొద్దని హితవు పలికారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా మనమంతా భారతీయులమే అని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి తన పన్నుల్ని వినియోగిస్తున్నారని, దక్షిణాది ప్రజల్ని "ద్వితీయ శ్రేణి పౌరులు"గా చూస్తున్నారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. దీనికి కౌంటర్‌గా రిజిజు ఘాటు సమాధానం ఇచ్చారు. ఇదే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను విస్మరించి, ఉత్తరాదికి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ సీఎం ఆరోపించారు. "ప్రధాని ఉత్తర భారతదేశానికి చెందినవారు. రాష్ట్రపతి కూడా ఉత్తర భారతదేశానికి చెందినవారే. దీనికి కారణం మాకు ప్రాతినిధ్యం వహించే శక్తి మీకు (బీజేపీకి) లేకపోవడమే" అని రేవంత్ రెడ్డి బెంగళూర్‌లో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలకు రిజిజు కౌంటర్ ఇస్తూ.. "రాష్ట్రపతి తూర్పు భారతదేశంలోని ఒడిశాకు చెందిన వినయశీలి, అంకితభావం గల గిరిజన వ్యక్తి. ప్రధానమంత్రి పశ్చిమ భారతదేశంలోని గుజరాత్‌లో జన్మించిన మంచి నాయకుడు. ఉపరాష్ట్రపతి దక్షిణ భారతదేశంలోని తమిళనాడుకు చెందిన ఒక సామాన్య వ్యక్తి" అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



# మద్యం తాగాక శరీరంలో జరిగేది ఇదే..!





మద్యం సేవించడం అనేది ప్రస్తుతం సర్వ సాధారణం అయిపోయింది. వెకేషన్ ఏదైనా మద్యం ఏరులై పారాల్సిందే. మద్యం లేదంటే అది వెకేషనే కాదన్న ఆలోచన చాలా మందిలో ఉంటుంది. యువత సైతం ఏదైనా పార్టీ అంటే మందేద్దామా అనేటట్లు తయారైంది. పార్టీ ఏదైనా మద్యం మస్ట్ అన్న సంప్రదాయం రానురాను అధికం అవుతోంది. మద్యం అనారోగ్యం కాదు.. తీసుకోవాల్సిన మోతాదులో తీసుకుంటే అది కూడా అమృతమే అని కబుర్లు చెప్తుంటారు. కానీ డాక్టర్లు మాత్రం మద్యం ఎంత మొత్తంలో తీసుకున్నా అనారోగ్యమే అని అంటున్నారు. చాలా మందికి అసలు మద్యం మన శరీరంలోకి వెళ్లిన తర్వాత ఏం జరుగుతుందో కూడా తెలియదని, మద్యాన్ని మన శరీరం ఎలా చూస్తుంటూ ఎవరూ పట్టించుకోరని అంటున్నారు. నిజమే కాదా.. మద్యం తాగే వాళ్లు ఎవరినైనా ఈ ప్రశ్న అడిగితే వారి దగ్గర సరైన సమాధానం ఉండదు. చాలా మంది అసలు ఈ విషయం గురించి ఆలోచించను కూడా ఆలోచించరు. మరి ఇంతకీ మద్యం మన శరీరంలోకి ప్రవేశించాక ఏం జరుగుతుందో తెలుసా.. రండి తెలుసుకుందాం..

మద్యం అతిగా తాగితే మీకు వికారంగా అనిపిస్తుంది. వెంటనే వాంతులు అయిపోతాయి. హ్యాంగోవర్ లోకి వెళ్లి పోతారు. ఆ హ్యాంగోవర్ లో ఏం చేస్తున్నారు, ఏం మాట్లాడుతున్నారు కూడా మీకు తెలియదు. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుంది. మీ పనిని, జీవనశైలిని, విద్యను కూడా ప్రభావితం చేస్తుంది. చదివింది ఏది గుర్తుపెట్టుకోలేరు, ఏకాగ్రతగా పని కూడా చేయలేదు.



**కాలేయంలోకి చేరాక**

ఇతర పదార్థాల కంటే ఆల్కహాల్ చాలా వేగంగా శరీరంలోకి వెళ్తుంది. జీర్ణాశయంలోకి వెళ్లిన మద్యం సరిగా జీర్ణం కాదు. కొంత ఆల్కహాల్ నేరుగా జీర్ణాశయం నుంచే (సాధారణంగా మిగతా పదార్థాలు చిన్నపేగు నుంచి వెళ్తాయి) రక్తంలో కలుస్తుంది. ఆ రక్తం ద్వారా మెదడు, కాలేయం సహా శరీరంలోని ప్రతి అవయవానికీ వెళ్తుంది. ఆ తర్వాత ఆల్కహాల్ కణాలను విరిచేసేందుకు కాలేయం ప్రయత్నిస్తుంది. అందుకోసం ఎంజైములను కాలేయం ఉత్పత్తి చేస్తుంది. ఆ ఎంజైములు ఇతర పదార్థాల అణువులను విడగొడతాయి. అలా ఆల్కహాల్ మొదట ఎసిటాల్డిహైడ్‌గా విడిపోతుంది. ఎసిటాల్డిహైడ్ ఆ తర్వాత ఎసిటిక్ ఆమ్లంగా, ఆ తర్వాత కార్బన్‌డయాక్సైడ్‌గా విడిపోతుంది. ఈ విచ్ఛిన్న ప్రక్రియలోని దశల్లో కొంత శక్తి కూడా విడుదల అవుతుంది. బాగా మద్యం తాగేవారు కొందరు బరువు పెరగడానికి ఆ శక్తి (కెలోరీలు) కూడా ఒక కారణం.


మద్యం అతిగా తాగేవారికి ఎక్కువ శక్తి ఆల్కహాల్ నుంచి వస్తుంది కాబట్టి, తక్కువ ఆహారం తీసుకుంటారు. అప్పుడు వారికి కెలోరీలు మాత్రమే అందుతాయి తప్పితే కీలకమైన ఇతర పోషకాలు అందవు. అందుకే బరువు పెరుగుతారు, నీరసంగా... అనారోగ్యానికి గురైనట్లుగా కనిపిస్తుంటారు. పనులను చురుగ్గా చేయలేకపోతారు. మద్యం అతిగా తాగేవారికి ఆల్కహాల్ నుంచి ఎక్కువ మొత్తంలో కెలోరీలు అందుతాయి. మొదట మద్యం మితంగానే తీసుకుంటున్నట్లు అనిపిస్తుంది. కానీ, స్వీయ నియంత్రణ లేకపోతే, క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉంటుంది. ఎసిటాల్డిహైడ్ వల్ల కాలేయం దెబ్బతింటుంది. హెపటైటిస్, కాలేయ క్యాన్సర్ లాంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**అనేక రకాల క్యాన్సర్లు వస్తాయి**

ఆల్కహాల్ వల్ల కేవలం కాలేయమే కాదు, ఊపిరితిత్తులు, గుండె కూడా ప్రభావితం అవుతాయి. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. గుండె స్పందన క్రమరహితంగా మారుతుంది. తలనొప్పి అధికమైపోతుంది. తీవ్ర అలసట, చిరాకు పెరిగిపోతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇక అనేక రకాల క్యాన్సర్లు కూడా వచ్చే అవకాశం ఉంది. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పెద్ద పేగు క్యాన్సర్ వంటివన్నీ కూడా ఆల్కహాల్ వల్ల రావచ్చు. కాబట్టి ఆల్కహాల్ తాగే ముందు ఆలోచించుకోండి.



# గోవా ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. ఈ విషయాలు తెలుసుకోండి..



గోవా.. దాదాపు ప్రతి ఒక్కరూ వెళ్లాలని అనుకునే పర్యాటక ప్రదేశంలో. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా గోవాకు టూరిజంలో ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి రోజూ వందల మంది విదేశీయులు గోవాను వీక్షిస్తుంటారు. ఇక్కడకి వెళ్లాలని యువత తెగ ఉర్రూతలూగుతుంటారు. అక్కడి బీచ్‌లకు వరల్డ్ ఫేమస్. అక్కడి చల్లని గాలులను ఆస్వాదించడం మనకు చాలా ఆహ్లాదాన్ని అందిస్తుంది. బీచ్‌లు, జలపాతాలు, అనేక అద్భుతమైన ఆటలు ఈ బీచ్ ను పర్యాటకంగా మార్చింది. అయితే చాలా మంది ఇక్కడికి డిసెంబర్, జనవరి నెలల్లో వెళ్లాలని అనుకుంటారు. అయితే అసలు గోవాకు వెళ్తే అక్కడ ఎంత ఖర్చు అవుతుంది, ఎప్పుడు వెళ్లాలి వంటి మరిన్ని విషయాలు తెలుసుకోకుండా వెళ్తే మాత్రం అక్కడ ఇబ్బందులు పడాల్సి వస్తుంది.



**ఏ నెలల్లో వెళ్లాలి?**

ప్రతి బీచ్ దగ్గర అందమైన అలంకరణలు, ప్రతిచోటా పార్టీలు ఏర్పాటు చేస్తారు. డిసెంబర్, జనవరి నెలల్లో గోవాకు ఎక్కువ మంది వస్తూ ఉంటారు. ఈ రెండు నెలల్లో ప్రతిదాని రేటు రెట్టింపు అవుతుంది. సాధారణ రోజుల్లో రూ.200 నుంచి రూ.250 అద్దెకు లభించే స్కూటీలు... డిసెంబర్ నెలలో రూ.500కు పైగా లభిస్తోంది. అదే సమయంలో హోటల్ గదుల ఛార్జీలు కూడా పెరుగుతాయి. సాధారణ రోజుల్లో రూ.1000కు లభించే ఈ గది డిసెంబర్, జనవరి నెలల్లో రూ.2000 వరకు ఉంటుంది. కాబట్టి జనవరి, డిసెంబర్ నెలల్లో బడ్జెట్ రెట్టింపు అవుతుంది. మిగతా నెలల్లో గోవా వెళ్లడం మంచిది.

**ఎంత ఖర్చు అవుతుంది?**

గోవా వెళ్లాలనుకునే వారు చేతిలో పది వేల వరకు గోవాలో తిరగొచ్చు. పూర్తిగా పదివేల రూపాయలే అవుతుందని చెప్పలేము. సాధారణ నెలల్లో గోవా సంతృప్తిగా తిరగాలంటే చేతిలో 20 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల వరకు చేతిలో ఉండాల్సిందే. ఇక డిసెంబర్ నెలలో గోవా ట్రిప్‌ను పూర్తిగా ఆస్వాదించాలనుకుంటే చేతిలో 50 వేల రూపాయలు నుంచి 80 వేల రూపాయలు చేతిలో ఉంచుకోవాలి. అంత డబ్బు ఉంటే గోవాలో యాక్టివిటీస్ కూడా ఎంజాయ్ చేయొచ్చు. ఈ ఖర్చుతో మూడు రాత్రులు, నాలుగు పగళ్ళు ఉండొచ్చు.



గోవాలో ఫేమస్ బీచ్ కలంగుట్ బీచ్. దీన్ని కచ్చితంగా చూడాల్సిందే. ఇక్కడి బీచ్ లోని సముద్ర జలాలు చాలా పారదర్శకంగా ఉంటాయి. ఇక్కడి సూర్యోదయం, సూర్యాస్తమయం చూసేందుకు చాలా అందంగా ఉంటాయి.పాత గోవాకు ఎంతో గొప్ప చరిత్ర ఉంది. ఇక్కడ వాస్తు శిల్పాలు అందంగా ఉంటాయి. పాత గోవా వారసత్వ సంపదగా చెప్పుకుంటారు. ఇక్కడ పాత చర్చిలు, పురాతన మ్యూజియంలు ఉంటాయి.గోవా రాజధాని పనాజీ ఎంతో అందంగా ఉంటుంది. ఇక్కడ దూద్ సాగర్ జలపాతం చూడముచ్చటగా ఉంటుంది. ఇది 320 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు నుంచి

# బంగాళదుంపలతో భలే అందం




కాంతివంతగా మెరిసిపోయే చర్మం ప్రతి ఒక్కరి కల. జీవం ఉట్టిపడే చర్మం కోసం అందరూ తహతహలాడతారు. అందుకోసం కొందరు అనేక రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడితే మరికొందరు మరో అడుగు ముందుకేసి సర్జరీలు, ఇంజెక్షన్లు వంటివి కూడా చేయించుకుంటారు. ఈ తరం యువతలో ఇది మరీ ఎక్కువ అవుతుంది. అయితే అందమైన మెరిసిపోయే చర్మం కోసం వేల రూపాయల విలువైన బ్యూటీ ప్రొడక్ట్స్, అంతకన్నా ఖరీదైన చికిత్సలు అవసరం లేదని, మన ఇంట్లో ఉండే ఒక బంగాళదుంప చాలని సౌందర్య నిపుణులు అంటున్నారు. ప్రకృతిలో ఉండే ఎన్నో కూరగాయలు మన అందాన్ని రెట్టింపు చేసే గుణాలను కలిగి ఉంటాయని, వాటిలో బంగాళదుంప కూడా ఒకటి అంటున్నారు. బంగాళదుంపలతో కేవలం కూరలు, వేపుళ్ళు, బిర్యానీలు మాత్రమే కాదు ఫేస్ మాస్కులు తయారు చేసుకోవచ్చు. బంగాళదుంపను సరిగ్గా వాడాలే కానీ.. ఏ బ్యూటీ ప్రొడక్ట్, ఏ శస్త్ర చికిత్స అందించలేని అందాన్ని అందిస్తుందని సౌందర్య నిపుణులు అంటున్నారు. ముఖంపై ఉండే



**ఇలా ఫేస్ మాస్క్ చేసుకోండి**


బంగాళదుంపలను చిన్న ముక్కలుగా కట్ చేసి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టును ఒక క్లాత్ లో వేసి రౌండ్ గా చుట్టి గట్టిగా పిండాలి. ఇలా పిండితే రసం వస్తుంది. ఆ రసాన్ని తీసి ముఖానికి మెడకు పట్టించాలి. ఒక ఐదు నిమిషాల పాటు వదిలేస్తే అది ఆరిపోతుంది. అలా ఆరిపోయాక ముఖాన్ని నీటితో కడుక్కొని చూడండి. మంచి కాంతివంతంగా ఉంటుంది.మొటిమలు, మచ్చలతో బాధపడేవారు బంగాళదుంపలతో ఓ చిట్కాను పాటించండి. ఇది చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. బంగాళదుంప రసాన్ని తీసి అందులో కొన్ని చుక్కల గ్లిజరిన్ వెయ్యండి. అలాగే ఒక స్పూన్ పాలను కలపండి. ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా కలిపి దూదిలో ముంచి ఆ దూదితో ముఖాన్ని, మెడకు రాసుకోండి. ఓ పావుగంట సేపు అలా వదిలేయండి. వారానికి రెండు నుంచి మూడుసార్లు ఇలా చేయడం వల్ల ముఖంపై ఉన్న మచ్చలు, మొటిమలు త్వరగా తగ్గుతాయి. బంగాళాదుంపల రసంలో తేనె, శెనగపిండి, నిమ్మరసం వేసి ముఖానికి పట్టించినా కూడా మచ్చలు, మొటిమలు త్వరగానే తొలగిపోతాయి. బంగాళదుంప రసాన్ని వారానికి కచ్చితంగా రెండుసార్లు ముఖానికి రాసుకొని చూడండి. మంచి ఫలితం మీరు గుర్తిస్తారు.





## జూలై నుంచి
# కల్కి-2 రెగ్యులర్ షూటింగ్

ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



## కాక్‌టెయిల్-2లో
# నటించడానికి భయపడ్డా

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపించనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.

# 200 కోట్ల క్లబ్‌కు చేరువగా..


## పెద్ది వసూళ్లపై ట్రేడ్ వర్గాలు సైతం ఆశ్చర్యం

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా విడుదలైన తొలి షో నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు కలెక్షన్ల పరంగా కూడా తన సత్తా చాటుతోంది. వర్కింగ్ డేస్‌లో విడుదలైనప్పటికీ 'పెద్ది' సాధిస్తున్న వసూళ్లు ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద భారీ ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా, రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించడం విశేషంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైన 'పెద్ది' మొదటి రోజే రూ. 130 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లోనే అతిపెద్ద ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలిచింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశం, ఓవర్సీస్ మార్కెట్లలో కూడా సినిమాకు మంచి ఆదరణ లభించింది. ప్రత్యేకంగా నార్త్ అమెరికా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాల్లో 'పెద్ది' ప్రీమియర్ షోలు మరియు తొలి రోజు వసూళ్లు అద్భుతంగా నమోదయ్యాయి. దీంతో సినిమా మొదటి రోజే బ్లాక్‌బస్టర్ దిశగా అడుగులు వేసింది. సాధారణంగా భారీ సినిమాలకు మొదటి రోజు తర్వాత వసూళ్లు కొంత తగ్గడం సహజం. అయితే 'పెద్ది' విషయంలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. రెండో రోజు కూడా ప్రపంచవ్యాప్తంగా మరో రూ. 50 కోట్ల గ్రాస్‌ను ఈ చిత్రం రాబట్టినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీంతో కేవలం రెండు రోజుల్లోనే సినిమా మొత్తం రూ. 181.8 కోట్ల గ్రాస్ వసూళ్లను అందుకుని మరో అరుదైన మైలురాయిని చేరుకుంది.





# రామాయణ, వారణాసి బడ్జెట్ లెక్కలు

## హైప్ క్రియేట్ చేస్తున్నారని కొట్టి పారేసిన మనోజ్



రామాయణ' పై 4000 కోట్ల బడ్జెట్ పెట్టారు. పాన్ ఇంటర్నేషనల్ మూవీ 'వారణాసి', 1300 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోంది. రామాయణ, వారణాసి బడ్జెట్ షాక్ ఇస్తోంది. అయితే ఇందులో ఎంతమాత్రం నిజం లేదని ఇదంతా కేవలం హైప్ క్రియేట్ చేయడానికే అని బాలీవుడ్ యాక్టర్ మనోజ్ బాజ్‌పాయ్ తేల్చి పారేసాడు. రాజమౌళి అంటేనే బ్జడెట్. తెలుగు తెరకే కాదు, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌కు భారీ బ్జడెట్, భారీ వసూళ్లు ఎలా ఉంటాయో చూపించాడు రాజమౌళి. తెలుగు సినిమా బ్జడెట్ 20 కోట్ల లోపే ఉన్న సమయంలో, 'మగధీర' పై 40 కోట్లు పెట్టించాడు. బాక్స్ ఆఫీస్ దగ్గర 50 కోట్ల మార్కు దాటిన తొలి చిత్రంగా 'మగధీర' నిలిచింది. ఇక 'బాహుబలి 2' తో రాజమౌళి సెట్ చేసిన రికార్డులు ఇప్పటికీ కొన్ని చోట్ల పదిలంగానే ఉన్నాయి. మరి ఇంత ట్రాక్ రికార్డు ఉన్న రాజమౌళి, 'వారణాసి' తో పాన్ ఇంటర్నేషనల్‌కు పరిచయం అవుతున్నాడు. దీనికి తగ్గట్టే బ్జడెట్ పెంచేసాడు. 'వారణాసి' 800 కోట్ల బ్జడెట్‌తో మొదలైంది. సెట్స్ పైకి వెళ్ళాక 1000 కోట్లు అన్నారు. ఏడాది పాటు షూటింగ్ పూర్తి చేశాక, 1300 కోట్లకు వెళ్ళిందన్నారు. సినిమా పూర్తి అయ్యేసరికి 1500 కోట్లకు చేరినా ఆశ్చర్యం లేదు. బాలీవుడ్ యాక్టర్ మనోజ్ బాజ్‌పాయ్, రామాయణ, వారణాసి బ్జడెట్‌పై చేసిన షాకింగ్ కామెంట్స్ వైరల్ అయ్యాయి. ఈ సినిమాల బ్జడెట్ లెక్కలన్నీ కేవలం పిఆర్ టీం స్టంట్ అని ఆయన అభిప్రాయపడ్డాడు. 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఇదే తంతు నడుస్తోందని, హైప్ కోసం చెప్పే నంబర్స్ అంటూ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. 4 వేల కోట్ల బ్జడెట్‌తో హిందీ 'రామాయణ' తెరకెక్కుతోంది. ఒక్కో పార్ట్‌కు 2000 కోట్లు ఖర్చు పెడుతున్నారు. దాదాపు సగం పైగా బ్జడెట్ విఎఫ్ఎక్స్ కే ఖర్చు పెడుతున్నారట. ఎన్ని కోట్లు పెట్టినా 4000 కోట్ల బడ్జెట్ అనేది నమ్మేలా లేదంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్ చెప్పిన పిఆర్ టీం బ్జడెట్ లెక్కల్లో ఎంత నిజం ఉందో లేదో గానీ, ఈ కామెంట్స్ పెద్ద చర్చకు దారితీశాయి. మనోజ్ నటిస్తున్న 'గవర్నర్' మూవీ 12న రిలీజ్ అవుతోంది. సినిమా వస్తోందన్న సంగతి చాలామందికి తెలియడం లేదు, అందుకే తన సినిమాకు హైప్ తీసుకొచ్చేందుకే ఇలా మాట్లాడాడంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.




# విమర్శలనూ సృజనాత్మకంగా చూడాలి

అనసూయా భరద్వాజ్

సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణయించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తున్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనాత్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ మీడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే సృజనాత్మకతపై దాడి చేయడం కాదు, అది సమాజంలో అవగాహన పెంచడం మాత్రమే' అని అనసూయ వివరించారు.



PRINTED AT SMILYS ONLINE #6-7-48, SHOPPING COMPLEX, VANSTHALIPURAM,RANGA REDDY, TELANGANA - 500070,
PUBLISHER, EDITOR SHOBHA RANI KASOJU PRGI NO : TGMUL/26/A2874, PHONE NO: 7207282727,7207292727
editor@aashwi.in www.aashwi.net, www.aashwi.in